విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.15.11.2021.

# <u>విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో</u>

## <u>U/s 144 (2) Cr.P.C క్రింద నిషేధాజ్ఞలు అమలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మరియు సజావుగా ట్రాఫిక్ నడవడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో **<u>ది.17.11.2021వ తేదీ నుండి ది.05.01.2022వ తేదీ వరకు 50 రోజుల పాటు U/s 144 (2) Cr.P.C</u>** క్రింద నిషేధాజ్ఞలు విధించడం జరిగింది.

నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదు, కర్రలు మరియు యితర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనబడును.

-- xx --